www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 15 అక్టోబర్ 2023

5

వైఎస్ఆర్

ఈతకెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి



మృతి చెందిన వెంకటసాయి, శ్రీనివాస్

ప్రజాశక్తి-కడప రూరల్ : కడప నగర శివారు ప్రాంతంలోని చలమారెడ్డిపల్లెలో శనివారం ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చలమారెడ్డిపల్లె వద్ద ఉన్న కొండ వద్ద పెద్ద కుంట ఉంది. అక్కడికి వెంకటసాయి(14), సుంకర శ్రీనివాస్(14) ఈత కోసం వెళ్లారు. కుంటలోకి దిగిన చిన్నారులు ఊపిరాడక మృతి చెందారు. చిన్నారుల మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని భోరున విలపించారు. చలమారెడ్డిపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతిపై కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి సామాజిక వర్గానికీ న్యాయం

- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఉన్నత పదవులు అందుతాయని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం రవీంద్ర నగర్ లోని యూఎస్ మహల్ ఫంక్షన్ హాల్ లో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాల వారికి, కష్టపడి పని చేసిన వారికి ఉన్నత పదవులు అందించి న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలలో ఈ విధంగా అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం చేయలేదని తెలిపారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఎంతో కష్టపడి, ఇబ్బందులను, సమస్యలను అధికమించి న్యాయం చేస్తూ పని చేశారని అభినందిస్తూ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గా పదవి రావడం ఎంతో సంతోషించ దగ్గ విషయమన్నారు. ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసి ఉన్నత పదవులను అందుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి జగనన్నతోనే తన రాజకీయ ప్రయాణంలో పెట్టుకుని అప్పటి పని చేసిన మదీనా దస్తగిరి అని అన్నారు. మైదుకూరు శాసనసభ్యులు ఎస్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి ఎంతో కష్టపడి పని చేశారని ఆయనకు ఈరోజు న్యాయం జరిగిందని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తొలుత షేక్ మదీనా దస్తగిరి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ తోపాటు జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ సయ్యద్ అలీ అక్బర్ (రిజ్వాన్),జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, రూపనగుడి అబ్దుల్ సుభాన్, షేక్ గౌస్ పీర్, పఠాన్ ఖాదిరుల్లా, చింతపల్లి షశావల్లి, ఇస్మాయిల్ సాబ్ గారి అన్వర్ సాబ్, షేక్ మహబూబ్ బాషా, షేక్ మహమ్మద్ ఉమర్, షేక్ కరిముల్లా లు జిల్లా వక్ఫ్ బోర్డు కార్యవర్గం సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పెద్ద ఎత్తున వారికి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ సురేష్ బాబు, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నాయకులు, నాయకురాళ్ళు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

కడప అర్బన్ : జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు సెలవు దినాల్లో సైతం తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తున్నాయని, అలాంటి పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గండి సునీల్ కుమార్, సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని పలు కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలకు వెళ్లి తరగతులను అడ్డుకుని విద్యార్థులను బయటకు పంపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు ఈనెల 14 నుంచి 24 వరకు దసరా సెలవులకు ప్రకటించిందని చెప్పారు. అయితే జిల్లాలోని కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు మాత్రం సెలవు దినాలను పాటించకుండా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తున్నారని తెలిపారు. సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నా కూడా జిల్లాలోని కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు మాత్రం ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రయివేట్ పాఠశాలను తనిఖీ చేసిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మనోజ్, నగర నాయకులు విహారి పాల్గొన్నారు.

'సెయింట్ ఆంటోనీస్'లో దసరా సంబరాలు

ప్రజాశక్తి-కలసపాడు

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కరస్పాండెంట్

మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలు పాఠశాల ప్రిన్సిపల్ చిత్త ప్రభావతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల కస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన దసరా పండుగ ప్రాముఖ్యత గురించి పిల్లలకు కులం కుశంగా తెలియ జేశారు. దసరా పండుగలో భాగంగా బొమ్మల కొలువును పాఠశాలలో ఏర్పాటుచేసి విద్యార్థిని విద్యార్థులకు చూపించి వారిని ఆనందింపజేశారు. కార్యక్రమంలో పిఇటిలు ప్రసాద్ రావు, కొమల మేరి, వినీత్, రమేష్, కృష్ణవేణి, ప్రీతి పాల్గొన్నారు.

ముక్తియార్ గ్రూప్ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కడప అర్బన్

దాతలను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ముక్తియార్ గ్రూప్ కళాశాల, ఖున్ కా రిష్తా సంయుక్త ఆధ్వర్యంలో ఎపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ చైర్మన్ పోతుల వెంకట్ రామిరెడ్డి హాజరయ్యారు. రక్తదాన ప్రాముఖ్యతను, ప్రయోజనాలను వివరించారు. రక్తదానంతో ప్రాణాలను ఎలా రక్షించ వచ్చునేది వివరించారు. రక్తదానంలో యువకులు ముందుండాలని పేర్కొన్నారు. ఖున్ కా రిష్తా చైర్మన్ యం.తారిఖ్ అలీ మాట్లాడుతూ ముక్తియార్ కళాశాల అధినేత అలీ అక్బర్ పిలుపు మేరకు విద్యార్థులు రక్తదానం చేసి ఆపదలో ఉన్న రోగులకు ఆ రక్తం ఉపయోగపడటం సంతృప్తి కలుగజేస్తుందని తెలిపారు. శిబిరంలో 32 మంది విద్యార్థిని,విద్యార్థులు రక్తదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగుర్ బాబు, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర, కళాశాల అధ్యాపకులు శ్రీ కళ,రిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఖన్నా, రమణ, ఖున్ కా రిష్తా చారిటబుల్ ట్రస్ట్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్‌లో శాంతిని నెలకొల్పాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న సలావుద్దీన్

ఆశ్రయం ఇచ్చిన పాలిస్తీన్ గాజాలో మారణ హోమం సృష్టిస్తూ వేల మంది చిన్నపిల్లలను చంపుతున్న ఇజ్రాయిల్‌ను దైవమే శిక్షించాలని సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ మిడిలిస్టులైన అరబ్బులు ఐక్యతతో దాడి చేసి ఇజ్రాయిల్‌ను మట్టు పెట్టాలన్నారు. మన దేశ ప్రధాని మోడీ జోక్యం చేసుకుని శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. కడపలో ఇజ్రాయెల్ దుర్మార్గపుకాండను వ్యతిరేకిస్తూ శాంతిర్యాలి చేసేందుకు ముస్లిం మతగురువులు, రాజకీయాలకు అతీతంగా ముస్లిం పెద్దలు ముందుకు రావాలని కోరారు. అలా ఎవరైనా ముందుకు వచ్చి సారథ్యం వహిస్తే తాను తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు.

డాక్టర్ గునిశెట్టికి ప్రధాని ప్రశంసలు

కడప అర్బన్ : విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ డాక్టర్ గునిశెట్టి శ్రీనివాసులుకు భారత ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయం నుంచి ప్రశంసలు లభించాయి. విద్యార్థులకు పరీక్షలపై అవగాహన, భయం లేకుండా రాయడం లాంటి విషయాలపై లిపరీక్షా పే చర్చా -2023లి కార్యక్రమంలో ప్రధానమంత్రి విద్యార్థులతో ముఖాముఖి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అనుభవజ్ఞులు, నిపుణులు అయిన ఉపాధ్యాయుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. ఈమేరకు శ్రీనివాసులు ప్రధాని కార్యాలయం నుంచి వ్యక్తిగతంగా రిజిస్టర్ పోస్ట్ ద్వారా ప్రశంస పత్రం అందుకున్నారు. ఆయన పెండ్లిమర్రి మండలం ఎగువ పల్లి జడ్‌పి హైస్కూలులో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గతంలో ఆయనకు 2021-22 బడ్జెట్ పై సూచనలు ఇచ్చినందుకు కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ నుంచి కూడా ప్రశంసలు అందుకొన్నారు. దీనిపై పలువురు ఉపాధ్యాయులు, విద్యా శాఖాధికారులు, పుర ప్రముఖులు ఆయనను అభినందించారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

జాతీయ స్థాయికి ఎదగాలి : స్టెప్ సిఇఒ

ప్రజాశక్తి -కడప

రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో తమ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ అన్నారు. జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కడపలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే 13 జిల్లాలకు చెందిన బాలుర జట్లు, మహిళల జట్లు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని తెలిపారు. ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రాజు, కడప జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ కె. చిన్నపరెడ్డి మాట్లాడుతూ కడపలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, స్పాన్సర్స్ కంచి గోపికృష్ణ, కంచి సురేంద్ర, రాజారత్నం ఐజాక్, రోడా మెర్సీ, కార్పొరేటర్ సూర్యనారాయణ, కిరణ్, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వి. శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి సింధూరి, కోశాధికారి బాబర్, సంయుక్త కార్యదర్శి బసిరెడ్డి, కిషోర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట సునీల్, కార్యవర్గ సభ్యులు, అన్ని జట్ల మేనేజర్లు, కోచ్‌లు, అబ్జర్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్రీడాకారులు పాల్గొన్నారు. **మొదటిరోజు విజేతలు వీరే..** కడప జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పోస్ట్ అథారిటీ మైదానంలో శనివారం రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రారంభ రోజు జూనియర్ బాయ్స్ విభాగంలో నిర్వహించిన పోటీలలో శ్రీకాకుళం జట్టుపై కడప జట్టు విజయం సాధించింది. ఈస్ట్ గోదావరి జట్టుపై వెస్ట్ గోదావరి జట్టు విజయం సాధించింది. అనంతపురం జట్టుపై ప్రకాశం జట్టు విజయం సాధించింది. సీనియర్ మహిళల విభాగంలో చిత్తూరు జట్టుపై కడప జట్టు విజయం. కర్నూలు జట్టువై ఈస్ట్ గోదావరి జట్టు విజయం. నెల్లూరు జట్టుపై విజయనగరం జట్టు విజయం సాధించింది. అనంతపురం జట్టుపై కృష్ణ జిల్లా జట్టు విజయం సాధించింది.

సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

హక్కులను హరిస్తున్న యాజమాన్యాలు : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లాలో ప్రయివేట్, కార్పొరేటు పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల హక్కులను యాజమాన్యాలు హరిస్తాయని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. దసరా సెలవుల్లో ప్రయివేట్ ఉపాధ్యాయులకు క్లాసు వర్క్, వర్క్ షాప్ పేరుతో నిర్వహిస్తున్న వారిని డివైఎఫ్ఐ అధ్వర్యంలో అడ్డుకుని ఉపాధ్యాయులకు కూడా సెలవులు ఇవ్వాలని వారిని పంపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే దసరా సెలవులు 14 నుంచి 24వ తేదీ వరకు ప్రకటిం చిందని చెప్పారు. సెలవులలో స్కూల్స్ ఎటువంటి పరిస్థితులలో తరగతులు నిర్వహించ వద్దు అని, అలా నిర్వహించిన వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సునీల్,రాజేంద్ర ప్రసాద్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు, జిల్లా సహాయ కార్యదర్శి తులసిశ్వర్ యాదవ్, నాయకులు సూరి పాల్గొన్నారు.

కరువు భత్యం ఉత్తర్వులు విడుదల చేయాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుకగా పెండింగ్‌లో ఉన్న కరువు బత్యాలను చెల్లించే ఉత్తర్వులు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎస్సార్ వెంకట జనార్ధనరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సకాలంలో జీతాలు చెల్లిస్తూ, కరువు భత్యం బకాయిలు లేకుండా చెల్లిస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారన్నారు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపిం చుకోవాలంటే కరువు బత్యాన్ని పెండింగ్ లేకుండా ఇవ్వాలని పేర్కొన్నారు.

నేడు కేతు విశ్వనాథరెడ్డి స్మారక పురస్కార సభ

కడప అర్బన్ : కేతు విశ్వనాథరెడ్డి స్మారక పురస్కార సభ ఆదివారం నిర్వహించనున్నట్లు కవిత విద్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు అలపర్తి పిచ్చయ్యచౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిపిబ్రౌన్ పరిశోధనా గ్రంథాలయంలో ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేతు విశ్వనాథరెడ్డి స్మారక జీవిత సాఫల్య పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ కథకులు, కవి షేక్. హుస్సేన్ సత్యాగ్నికి ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్, హాజరైన పార్టీ సభ్యులు

- బటన్ నొక్కుడు తప్ప అభివృద్ధి శూన్యం
- రాయలసీమలో తీవ్ర నీటి ఎద్దడి
- నవంబర్ 10న ప్రజారక్షణ భేరి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సాగునీటి ప్రాజెక్టులు గాలికి వదిలేసి బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ప్రజలు, ప్రతిపక్షాల ప్రాథమిక హక్కులను సైతం నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి ఎటువంటి ప్రణాళికలు లేకపోగా వలసలతో పాటు కర్నూలు, అనంతపురం జిల్లాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందన్నారు. సరైన పరిపాలన అందించకుండా తన అజెండాతో ప్రజలను అణచివేయాలను కోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని శాశిస్తూ రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ఎటువంటి నిధులివ్వడం లేదని తెలిపారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అమరావతి అజెండా తప్ప ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. ఇప్పుడు వైసిపి ప్రభుత్వం 30 ఏళ్లు మేమే పరిపాలించాల అనే అణచివేత ధోరణితో ప్రవర్తిస్తోందని విమర్శించారు. రాయలసీమలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు నిధులు లేక అటకెక్కాయని చెప్పారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టు వల్ల తుంగభద్రకు భవిష్యత్తులో నీళ్లు వచ్చే అవకాశం లేదని తెలిపారు. తద్వారా కెసి కెనాల్ ఆయకట్టు రైతాంగం భవిష్యత్తులో ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలో నిర్మించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన ముఖ్యమంత్రి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి మూడు దపాలుగా శిలాఫలాకాలకే పరిమితమయ్యారన్నారు. కేంద్ర నిఘా సంస్థలు హోం మంత్రికి పక్కా సమాచారం ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు బిజెపి కారణమన్నారు. టిడిపి కూడా బిజెపి పట్ల సానుకూల వైఖరి మంచి పద్ధతి సరికాదన్నారు. చంద్రబాబును అరెస్టు చేసే విధానాన్ని ఆయన ఖండించారు. న్యాయస్థానాలు ఆలస్యం చేయకుండా తీర్పులు ఇవ్వాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల ప్రజలపై పోటీపడి భారాలు వేస్తున్నాయని ఈ బారాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతున్నామని పేర్కొన్నారు. ఆయా ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మూడు ప్రాంతాలలో ఈ నెల 21వ తేదీ నుంచి బస్సు జాతాలు ప్రారంభమవుతాయని తెలిపారు. రాయలసీమ బస్సు జాత ఆదోనిలో ఈ నెల 21న ప్రారంభమై కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, మీదుగా విజయవాడకు చేరుకుంటుందని పేర్కొన్నారు. ఈ మూడు ప్రాంతాల్లో బస్సు జాతాల ముగింపు సందర్భంగా నవంబర్ 10వ తేదీన విజయవాడలో ప్రజారక్షణ భేరి పేరుతో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామమోహన్, మనోహర్, శివకుమార్, ఐ.ఎన్.సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సత్యం, దస్తగిరిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అన్వేష్, విద్యార్థి, యువజన సంఘం నాయకులు శివకుమార్, సునీల్, రాజేంద్ర, చిన్ని, ఓబులేసు, షాకీర్, నాయకులు వెంకటసుబ్బయ్య, చంద్రారెడ్డి, భైరవ ప్రసాద్, చాంద్ బాషా, మండల శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతిని వెలిగించాలి

- సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప సిటీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించాలని సర్వశిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి అన్నారు. మూడు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు చదవడం ,రాయడం, చతుర్విధ ప్రక్రియలను చేయగలిగేలా చేయడం శిక్షణ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్‌కు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో అమలు అయ్యే విధంగా చేయాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం, జ్ఞానంతో పాటు లోకజ్ఞానం పెంపొందించే దిశగా ప్రయత్నించాలన్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడూ శిక్షణను పొంది నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేయాలన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరూ చిన్నపిల్లలు కాబట్టి వారికి ఆటపాటలు, కృత్యాలు, కథల ద్వారా బోధన చేసినట్లయితే చక్కగా అవగాహన చేసుకుని నేర్చుకోవడానికి వీలవుతుందన్నారు. కృత్యాల ద్వారా ఎప్పుడైతే బోధన జరుగుతుందో పిల్లవాడు పాఠశాల రావడానికి ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోగ్యంగా, మానసికంగా బాగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థిలో అభ్యసన స్థాయి బాగా ఉంటుందన్నారు. ఆరోగ్యంగా, మానసికంగా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులను అంగన్వాడీ స్థాయి నుంచే విద్యాపరంగా, ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రానున్న కాలంలో అంగన్వాడీ సిబ్బంది మరింత చురుగ్గా పాల్గొని విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులుగా అల్లం సత్యనారాయణ, నోడల్ అధికారిగా వాణిశ్రీ , పర్యవేక్షకురాలిగా అకాడమీక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి , రామాంజనేయ రెడ్డి , విజయ లక్ష్మి, కీ రిసోర్స్ పర్సన్ లుగా శ్రీ చంద్ర ఓబుల్ రెడ్డి, శోభారాణి, శ్రీహరి, నాగేశ్వరరావు, సౌభాగ్యమ్మ, మదాలస, వరలక్ష్మి వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

ప్రభుత్వాలు మొండి వైఖరి వీడాలి

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న బొజ్జా తిరుమలేష్

విద్య, ఉపాధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వీడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువకులు ఉన్న దేశంగా భారతదేశ ఉంది. నేటి యువతరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకు తగ్గ ఉద్యోగాలు ఇవ్వక, పరిశ్రమలను ఏర్పాటు చేయక, యువత నిరుద్యోగులగానే ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలం చెందాయన్నారు. ప్రయివేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు గద్దలైన అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టారన్నారు. విభజన హామీలలో ప్రధానం కడప ఉక్కు అతి గతి లేదన్నారు. చావు కబురు చల్లగా చెప్పినట్టు పార్లమెంటులో సాధ్యం కాదన్నారు. మన రాష్ట్రంలో పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఊరూరా తిరుగుతూ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేస్తానన్నాడు. కేవలం వాలంటీర్ల పోస్టుతోనే సరిపెట్టి ఇవే ఉద్యోగాలని యువతను మభ్యపెడుతున్నారన్నారు. సమావేశంలో పులివెందుల అసెంబ్లీ అధ్యక్షుడు కొమ్మది శ్రీ సాయి, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబు మంజునాథరెడ్డి, కొమ్మది గణేష్, సుమంత్ కుమార్, అశ్విత్, శివ సాయి పాల్గొన్నారు.

రిమ్స్‌లో పనిచేయని లిఫ్ట్ : ఎన్ఎస్‌యుఐ

ప్రజశక్తి-కడప

మాట్లాడుతున్న మామిళ్ల బాబు

కడప జిల్లా రిమ్స్ జనరల్ హాస్పిటల్‌లో పని చేయని లిఫ్ట్‌తో రోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మరమ్మతులు చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు అన్నారు. రిమ్స్ ఆస్పత్రిలో ఉన్న రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్యం మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకే ఎంతో పేరు గాంచిన రిమ్స్ జనరల్ హాస్పిటల్‌లో లిఫ్ట్‌ను వెంటనే తయారు చేయాలన్నారు. రిమ్స్ హాస్పిటల్‌లో కాన్పుల విభాగం, ఏమర్జెన్సీ వార్డ్‌లలో కూడా పూర్తిగా మౌలిక వసతులు వెంటనే ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ హాస్పిటల్‌లో కొన్ని విభాగల డాక్టర్ల కొరత ఉందన్నారు. ముఖ్యంగా కార్డియాలాజీ విభాగం కొరత ఉంది అని అన్నారు. వెంటనే రిమ్స్ సూపరింటెండెంట్, ఆర్ఎంఒ, కలెక్టర్ సమస్యలు పరిష్కరించాలన్నారు.

పిసిసి ఉపాధ్యక్షులుగా షేక్ నజీర్ అహ్మద్

నజీర్‌ను సన్మానిస్తున్న విజయభాస్కర్

కడప : పిసిసి ఉపాధ్యక్షులుగా షేక్.నజీర్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్ శనివారం అహ్మద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కన్వీనర్ జోడు నాగరాజు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరిపుల్లా, మాజీ జాయింట్ సెక్రటరీ కర్ణాటి చంద్రశేఖర్ రెడ్డి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్ కుమార్, జానోళ్ల శ్రీరాములు, కేశవ, రఫిఖాన్ పాల్గొన్నారు.

ఆలస్యం!

ప్రజాదృష్టి

జగనన్న ఇళ్ల నిర్మాణం ఆలస్యం అమృతం విషమనే సామెతను తలపిస్తోంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 425 జగనన్న లేఅవుట్లలో 1.10 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలనేది జిల్లా గృహ నిర్మాణ శాఖ లక్ష్యం. వైసిపి సర్కారు తలపెట్టిన లక్ష్యంలో 37,790 ఇళ్లను మాత్రమే పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఐదేళ్ల వ్యవధిలో కేవలం 39 శాతం మాత్రమే పూర్తి చేయడం గమనార్హం. మిగిలిన 61 శాతం ఇళ్ల నిర్మాణాలు వివిద దశల్లో పెండింగ్ బారిన పడడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి గల కారణాలను పరిశీలిస్తే మొదట్లో రాష్ట్ర ప్రభుత్వమే ఇళ్లను పూర్తి చేసి తాళాలను ఇస్తామని ప్రకటించడం, అనంతరం ఇళ్లు స్వయంగా నిర్మాంచుకోవాలనే వారికి ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని పేర్కొనడం, తదుపరి ఇళ్ల నిర్మాణ వ్యయాన్ని రూ.1.50 లక్షలకు తగ్గించడం వంటి కారణాలతో గృహ నిర్మాణ లబ్ధిదారులు నిర్ఘాంతపోయారు. ప్రభుత్వం జగనన్న ఇళ్ల లబ్ధిదారులే నిర్మాణ పనులు చేపట్టాలని ఒత్తిడిని పెంచడం వంటి కారణాలతో లబ్ధిదారుల్లో ఆసక్తి సన్నగిల్లింది. ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లుల్ని సకాలంలో చెల్లించకపోవడం వంటి కారణాలతో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నత్తనడకన సాగిపోతోంది. టిడ్కో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ, పూర్తి చేసిన ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించక పోవడం ఆలస్యం అమృతం విషంగా పరిణమిస్తోందని చెప్పవచ్చు. ఏదేమైనప్పటికీ జగనన్న గృహ నిర్మాణ ప్రక్రియ ఏడాది ఏడు వేల చొప్పున పూర్తి చేసిన వైనాన్ని పరిశీలిస్తే మరో పదేళ్లకు గానీ జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కొచ్చే అవకాశాలు లేవని చెప్పవచ్చునడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎస్‌సి వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించి మాట నిల బెట్టుకోవాలని ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాదిగ డిమాండ్ చేశారు. స్థానిక పాత బస్టాండు కూడలిలోని బస్టాప్‌లో శనివారం ఎల్లయ్య ఆధ్వర్యంలో మాదిగల కురుక్షేత్ర మహా సంగ్రామం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఈనెల 18న కర్నూలులోని ఓ ఫంక్షన్ హాల్‌లో మాదిగల కురుక్షేత్ర మహా సంగ్రామం కార్యక్రమం తలపెట్టినట్లు చెప్పారు. మాదిగలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎల్లయ్య మాదిగ

కార్మికుల వ్యతిరేక విధానాలపై పోరాటం

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేయాలని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి సూచించారు. శనివారం వేంపల్లె లో ఉన్న తులసి రెడ్డి నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులై బాధ్యతలు చేపట్టిన పెద్దిరెడ్డి పుల్లయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో మారుతున్న రాజకీయాల గురించి చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని, కార్మిక విభాగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని పెద్దిరెడ్డి పుల్లయ్యను తులసిరెడ్డి కోరారు. అనంతరం పుల్లయ్యను సత్కరించారు. కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన బిక్కి తులసిరెడ్డి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివ, నాయకులు సిద్దు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.


పుల్లయ్యను సన్మానిస్తున్న తులసిరెడ్డి

ఎర్రగుంట్ల : జిల్లాలో పలువురు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి పదవులు పొందడంతో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్య శర్మ హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి పథంలో పయనించేందుకు సమిష్టి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఓబయ్య, జయరామిరెడ్డి, ఖాదర్ బాషా, జానకి రామకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

నవరాత్రుల్లో ఉచితంగా తాగునీటి సరఫరా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జెడి ఫౌండేషన్ వెంకటయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల్లో 9 రోజులపాటు ప్రజలకు ఉచితంగా తాగునీటి సరఫరా చేస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ పి.సుబ్బరాయుడు తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతిఏటా నవరాత్రుల సందర్భంగా ప్రజలకు మంచినీటి సౌకర్యం అందిస్తున్నామన్నారు. ఎంఆర్ కాలనీకి సుదర్శన్ బిర్యానీ సెంటర్ శివయ్య సహకారంతో శివాలయం సర్కిల్‌లో సాయంత్రం ఏడు నుంచి రాత్రి 12 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆదివారం నుంచి మంచినీటి సరఫరా చేస్తామన్నారు. జెడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జెడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజాక్షేత్రం నుంచి చంద్రబాబును దూరం చేసేందుకే..

- రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రజానాయకుడు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకే పరిమితం చేసి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఆయనను ప్రజా క్షేత్రానికి దూరం చేసేందుకే జగన్ కుట్ర చేస్తున్నారని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. తక్షణమే చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తంలించి మెరుగైన వైద్యం అం దించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబు ఆరోగ్య పరంగా దెబ్బకొట్టే ప్రయ త్నంలో జగన్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు హెల్త్ రిపోర్టును వైద్యులు ఇవ్వాల్సిందిపోయి జైలు డిజిపి, సూపరింటెండెంట్ ఇవ్వడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎలాంటి హాని జరిగినా దానికి ప్రభు త్వమే బాధ్యత వహిం చాలన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత కడప జిల్లా కార్యదర్శి యమ్మ నూరు ఆంజనేయులు, ప్రొద్దుటూరు తెలుగు యువత పట్టణ ఉపా ధ్యక్షుడు సునీల్‌రెడ్డి, కార్యదర్శి పల్లా సాయిరాం, హర్షరెడ్డి, అల్తాఫ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నల్లబోతుల నాగరాజు

ఖాజీపేట : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పల్లె గంగాధర్ పేర్కొన్నారు. స్థానికంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఏదోక విధంగా ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశంలో ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు వ్యక్తిగత వైద్యుడిని కూడా అనుమతించి ప్రత్యేక పరీక్షలు చేయించడంతోపాటు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు ఏమైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని ఆయన హెచ్చరించారు.

జమ్మలమడుగు అర్బన్ సిఐగా కరుణాకర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు అర్బన్ సిఐగా ఎం.కరుణాకర్ శనివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా నుండి ఇక్క డికి బదిలీ అయ్యానని తెలిపారు. అసాంఘిక కార్యక్ర మాలైనా మట్కా, గ్యాంబ్లింగ్ వంటి వాటిపై ప్రత్యేకమైన నిఘా ఉంచి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత బైక్‌లపై సెల్‌ఫోన్ వినియోగిస్తూ మితిమీరిన వేగంతో ప్రయాణించడం సరి కాదన్నారు.

గుండెపోటుతో విఆర్ఒ మృతి

ప్రజాశక్తి - చాపాడు

అనంతపురం గ్రామానికి చెందిన మోపూరి ప్రభాకర్ (56) శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. ఇతను ప్రస్తుతం ఖాజీపేట మండలం తుడుములదిన్నె గ్రామ విఆర్ఒగా పని చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఆయన కుమారుడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నాగిరెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మమయ్య, వైసిపి నాయకులు జయరామిరెడ్డి, సివి సుబ్బారెడ్డి, సోముల మహేశ్వర్‌రెడ్డి, జివి సుబ్బారెడ్డి, రాజు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ఉత్తరకొండపై మహాలయ అమావాస్య పూజలు

చక్రాయపేట : జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలోని ఉత్తర కొండపై వెలసిన శనీశ్వరస్వామి ఆలయంలో శనివారం మహాలయ అమావాస్య పూజలు వైభవంగా జరిగాయి. 1998 నుండి వేంపల్లి రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ దేవాలయానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు విచ్చేశారు. కార్యక్రమంలో పూజారి మణితేజ పాల్గొన్నారు.

అనుమతుల్లేని దుకాణాలు.. పట్టని అధికారులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో అనధికారికంగా దుకాణాలు ఏర్పాటవుతున్నా.. సంబంధిత అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కొందరు అనధికారిక దుకాణాలు ఏర్పాటు చేసుకుని తమ వ్యాపారాలు సాగిస్తున్నారు. ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. వీటిపై అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. అనధికార దుకాణాల వల్ల బస్సు ఎక్కాలన్నా, దిగాలన్నా ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తమ సమస్యను స్వయంగా ప్రయాణికులే ప్రొద్దుటూరు ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేసినా, ఎలాంటి ఫలితంలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలలో ఆర్‌టిసి డిఎం మల్లికార్జునరెడ్డి ఎర్రగుంట్ల బస్టాండ్ ఆవరణను పరిశీలించి అనధికారికంగా ఏర్పాటు చేసిన రెండు దుకాణాలను తొలగించాలని యజమానులకు సూచించారు. కానీ ఇప్పటివరకు తొలగించకపోవడంతో అధికారులపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దుకాణ యజమానులకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని, ఆ ఒత్తిళ్ల కారణంగానే అనధికార దుకాణాలైనా కూడా తొలగించే చర్యలు చేపట్టడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అనధికార దుకాణాలను తొలగించే చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు. ప్రొద్దుటూరు ఆర్‌టిసి డిఎంను వివరణ కోరగా.. నాలుగు రోజుల్లో అనధికార దుకాణాలను తొలగించే చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే యజమానులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన దుకాణం

పోలీసులపై దాడికి పాల్పడిన దొంగల ముఠా అరెస్టు

నిందితులతో పోలీసులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పోలీసులపై దాడికి పాల్పడిన దొంగల ముఠాను అరెస్టు చేశామని పులివెందుల గ్రామీణ సీఐ బాల మద్దిలేటి తెలిపారు. ఆ మేరకు శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోటర్ వైర్లు, పందులు దొంగతనాలు చేసుకుంటూ అడ్డు వచ్చిన వారిపై దాడులు చేస్తున్న లోమడ ముసలయ్య, సాకే సూరి, సాకే మహేష్‌ను సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలోని టిటిడి కళ్యాణ మండపం దగ్గర సింహాద్రిపురం ఎస్ఐ షేక్ రోషన్ అరెస్టు చేశారన్నారు. ఈ నెల 6న రాత్రి పట్టణ పరిధిలోని ఆటోనగర్ సమీపంలో నల్లని స్కార్పియో వాహనం నెంబర్ లేకుండా ఉండడంతో పోలీసులు తనిఖీ చేయడానికి వెళ్లడంతో పారిపోవడం పోయారని, ఈ విషయాన్ని కంట్రోల్ రూమ్ నుంచి లింగాల పోలీస్‌స్టేషన్‌కు సమాచారం పంపారన్నారు. లింగాల ఎస్ఐ రవికుమార్ దుండగులు ప్రయాణించే దారిలో కాపు కాసి కామసముద్రం దగ్గర అపే ప్రయత్నం చేయగా, దుండగులు పోలీసులపై దాడి చేసి ఆంకాలమ్మ గూడూరు మీదుగా పారిపోయారన్నారు. దాడి చేసిన ఘటనలో సింహాద్రిపురం పోలీస్‌స్టేషన్‌లో లింగాల ఎస్ఐ రవికుమార్ ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్‌పి వినోద్‌కుమార్, సిఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో మూడు టీంలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించి అరెస్టు చేశామన్నారు. నిందితులను విచారించగా లింగాల, పులివెందుల, తొండూరు మండలాల్లోని పొలాల్లోని మోటర్ వైర్లు, పందులను చోరీ చేసినట్టు ఒప్పుకున్నారు. లింగాల మండలంలోని కర్ణపాపాయపల్లి గ్రామంలో దొంగతనం చేసిన 1500 అడుగుల కేబుల్ వైరును, తొండూరు మండలంలోని పందులను దొంగతనం చేసిన రూ.1,70 వేలు, నల్లని స్కార్పియోను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. సమావేశంలో లింగాల ఎస్ఐ రవికుమార్, తొండూరు ఎస్ఐ హనుమంతు, సింహాద్రిపురం ఎస్ఐ రోషన్, పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : నజీర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బలోపేతానికి అందరం కలిసి కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నజీర్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం రాష్ట్రంలో కీలక పదవులు ప్రకటించారన్నారు. కడప జిల్లాకు చెందిన మాజీ డిసిసి అధ్యక్షులు నజీర్ అహ్మద్‌ను, బండి జకరయ్యను, సత్తార్‌ను రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు ధన్యావాదాలు తెలిపారు. వీరితోపాటు కడప జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన గుండ్లకుంట శ్రీరాములుకు శుభాకాంక్షలు తెలిపారు. పదవులు ప్రకటించిన ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కె.వేణుగోపాల్, రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, మస్తాన్ వలి, రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తులసిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి 2024 ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జిలానీబాషా, మహ్మద్‌రఫీ, సైమన్, వుదూద్‌ఖాన్, రవిశేఖర్ పాల్గొన్నారు.

శ్రీరాములు, అల్లాబకష్ నియామకం హర్షణీయం

వేంపల్లె : కడప, అన్నమయ్య జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా గుండ్లకుంట శ్రీరాములు, అల్లాబకష్ నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, రామకృష్ణ, మండల కన్వీనర్ నరసింహారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు గుర్తింపునిస్తుందన్నారు. పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో కడప, అన్నమయ్య జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా నజీర్ అహమ్మద్, బండి జకరయ్య, ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన సత్తార్, చంద్రశేఖర్‌రెడ్డి, లీలావతి, వాసులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్నాథ్‌రెడ్డి, బాలం సుబ్బరాయుడు, బద్రి, రాఘవయ్య, వినయ్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : మాట్లాడుతున్న నజీర్

నేటి నుంచి సామాజిక తనిఖీలు

ఇకెవైసి చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రైతుల ఇకెవైసి నమోదు ప్రక్రియ 97.59 శాతానికి చేరింది. ఈ నెల 13లోపు ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. మండల వ్యాప్తంగా 5,575 మంది రైతులు ఉండగా, ఇందులో 5,444 మంది ఇకెవైసి చేయించుకున్నారు. మండలంలో 22,597.38 ఎకరాల భూమి ఉండగా, ఇందులో 22,053.91 ఎకరాల భూమికి ఇకెవైసి చేశారు. ఈనెల 15 నుంచి 19 తేదీ వరకు గ్రామసభల ద్వారా సామాజికతనిఖీలు నిర్వహించనున్నారు. అనంతరం 23 తేదీ వరకు అభ్యం తరాలను స్వీకరించనున్నారు. 25న తుది జాబితా విడుదల చేస్తారు. రైతులు వ్యవసాయ శాఖ సంబంధించిన పథకాలు పొందడానికి ఇకెవైసి తప్పనిసరి అని అధికారులు ఇదివరకే రైతులకు చేరవేశారు. సాగు చేసిన పంటలకు బీమా, దిగుబడుల కొనుగోలు, పంట రుణాలకు జీరో వడ్డీ వర్తింపు, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించిన పంట నష్టానికి ఇకెవైసి కీలకంగా పరిగణిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సాగు చేసిన పంటకు ఇకెవైసి చేయించడం తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారు. మండలంలో ముఖ్యంగా వేరుశనగ, పత్తి, మినుము, సోయాబీన్‌తోపాటు ఉద్యాన పంటలైన చీనీ బొప్పాయి, అరటి పంటలు సాగులో ఉన్నాయి.

గ్రామసభల ద్వారా రైతులకు వివరిస్తాం

పల్లెల్లో గ్రామ సభలు నిర్వహించి ఇకెవైసి చేయని వారి వివరాలను వెల్లడిస్తాం. చేయించుకున్న వారి వివరాలను రైతులకు తెలియజేస్తాం. అన్ని అర్హతలు ఉండి ఇకెవైసి కానీ వారి వివరాలను తీసుకొని తప్పకుండా నమోదు చేస్తాం. ఈనెల 25న తుది జాబితా విడుదల చేస్తాం.

- శివమోహన్‌రెడ్డి, ఎఒ

విలేకరులతో మాట్లాడుతున్న చైర్మన్లు, డైరెక్టర్

బాబు బెయిల్‌పై వైసిపికి సంబంధం లేదు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జైలుకు, బెయిల్‌కు వైసిపికేం సంబంధమని టిడిపి వారు విమర్శిస్తున్నారని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ఎపి పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ప్రశ్నించారు. వైఎస్ మనోహర్‌రెడ్డి నివాసం వద్ద శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై బీటెక్ రవి చెప్పిన మాటల్లో నిజంలేదన్నారు. ప్రభుత్వ వైద్యులు, అధికారులచే చంద్రబాబును వైసిపి ప్రభుత్వం కాపాడుతోందన్నారు. వైఎస్ భాస్కర్‌రెడ్డి ఆరోగ్యంపై కూడా బీటెక్ రవి కావాలని అవాస్తవాలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. భాస్కర్‌రెడ్డి ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ఆధారంగానే బెయిల్ మంజూరు చేశారని తెలిపారు. భాస్కర్‌రెడ్డి బెయిల్ మంజూరు పూర్తిగా తెలంగాణ ప్రభుత్వ అధీనంలోనిదని, ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కానీ, వైసిపికికానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. చట్టం తనపని తాను చేస్తూ చంద్రబాబును అరెస్టు చేసిందన్నారు. వైసిపి నాయకులు పార్లపల్లి కిషోర్, చంద్రమౌళి, డేనియల్, ప్రశాంత్ ఉన్నారు.

మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

టిడిపి విధానాలు, మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మండలంలోని టిడిపి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన కార్యక్రమాలు, అందుకు సంబంధించిన వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బాబుతో నేను కార్యక్రమం ద్వారా వైసిపి అధికార దుర్వినియోగాన్ని ప్రజలకు తెలియజెప్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ఇన్‌ఛార్జి జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, బయపరెడ్డి, సంజీవరెడ్డి, సేట్, నిడ్జి మాబు, శివారెడ్డి, రమేష్ నాయుడు, దానం, కార్యకర్తలు పాల్గొన్నారు.

25 వరకు దేవీ శరన్నవరాత్రులు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠంలో ఆదివారం నుంచి దేవీ శరన్నవ రాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆ మేరకు శ్రీ జగన్మాత ఈశ్వరదేవి మఠం, వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ముస్తాబయ్యాయి. నేటి నుంచి 25వ తేదీ వరకు 11 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. భక్తుల కోసం నిర్వాహకులు అన్ని వసతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ జగన్మాత ఈశ్వరిదేవి మఠంలో 11 రోజులపాటు అమ్మవారికి వివిధ అలంకరణలు చేయనున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య, జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి మఠాధిపతులు పీఠాధిపతులు వీర శివకుమార్ స్వామి, ఈశ్వరిదేవి మఠం దేవదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి జగన్మోహన్‌రెడ్డి కోరారు.

శ్రీ ఈశ్వరీదేవి మఠం

సిఎం జగన్ దృష్టికి నాయీ బ్రాహ్మణుల సమస్యలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్రవ్యాప్తంగా నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎబిఎన్ హెచ్‌పిఎస్ అధి నేత్రి భవ్య దొండ్ల వాగు తెలిపారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమె సిఎంకు సమస్యలను వివరించారు. సమస్యల పట్ల ముఖ్యమంత్రి జగన్ సానుకూలంగా స్పందించినట్లు భవ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ నూతన చైర్మన్ తొండమల్ల పుల్లయ్య, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ కర్నూల్ జిల్లా డైరెక్టర్ నారాయణ స్వామి. ప్రకాష్ ఉన్నారు.

సిఎంకు వైఎస్ జ్ఞాపికను అందజేస్తున్న భవ్య

బాల్య వివాహాల సమాచారమివ్వాలి

చాపాడు : బాల్య వివాహాలు జరుగుతుంటే ఆ సమాచారాన్ని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు కాల్ చేసి ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జె.ప్రశాంతి సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనపై మండలంలోని సర్వాయపల్లి సచివాలయం పరిధిలోని సాయినాధపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జె.ప్రశాంతి మాట్లాడుతూ అమ్మయికి 18, అబ్బాయికి 21ఏళ్లు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. బాల్యవివాహాల సమాచారాన్ని అంగన్‌వాడీ కేంద్రంలోని వారికి కూడా చెప్పాలన్నారు. కార్యక్రమంలో సాయినాధపురం–2 అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన

జమ్మలమడుగు రూరల్ : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిక చేసిన పది ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో బోధన కార్యక్రమం చేబడుతున్నామని పవి ఎన్‌జి ఒ సంస్థ ప్రెసిడెంట్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లా డుతూ తమ ఫౌండేషన్ ఈ విద్యా లోక సంస్థతో కలిపి జిల్లా, మండలస్థాయి అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల సహకారంతో డిజిటల్ పద్ధతిలో బోధనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ తరగతులకు సంబంధించిన పాఠ్య అంశాలతోపాటు ఇతర సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ పద్ధతిని స్వచ్ఛందంగా ముందుకు తెచ్చామన్నారు. కార్యక్రమాన్ని ముందుగా ఇ విద్యా లోక సంస్థ మరియు ఆశ్రయ హస్త ట్రస్ట్ లు సంయుక్త భాగస్వామ్యములో ప్రారంభించారు. తర్వాత ప్రోగ్రెస్సివ్ అలయన్స్ ఫర్ వాలంటరీ ఇనిషియేటివ్ (పవి ఎన్ జి వో) సంస్థ క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసే భాగస్వామిగా బాధ్యతలు నిర్వహిస్తున్నామన్నారు. జమ్మలమడుగు, పెద్ద ముడియం, ప్రొద్దుటూరు మండలాలలోని పది పాఠశాలలు ఎంపిక చేశామ న్నారు. అందుకు అవసరమైన కంప్యూటర్, వెబ్ కెమెరా, స్పీకర్లు, స్క్రీన్, ఇంటర్నెట్, ఇన్వర్టర్ తదితర సామగ్రిని ఇ విద్యా లోక సంస్థ, ఆశ్రయ హస్త ట్రస్ట్ అం దిస్తే, ఇ డిజిటల్ బోధనలో పాల్గొనే వాలంటీర్ టీచర్స్ తెలుగు మాట్లాడ గలి గిన వారితోపాటు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి ఆన్‌లైన్ పద్ధతిలో 5 నుండి 8వ తరగతి వరకు విద్యార్థులకు మాథ్స్, సైన్స్, ఆంగ్ల సబ్జెక్ట్స్‌లో వారి బోధనలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమం మూడేళ్లపాటు కొనసా గుతుం దన్నారు. వీరికి అవసరమైన ట్రైనింగ్‌ను కూడా నిర్వహించామన్నారు.

నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు : రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించినప్పటికీ వర్క్‌షాపు పేరుతో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దసరా సెలవులను ఈ నెల 14 నుంచి 24వ తేదీ వరకు అన్ని రకాల యాజమాన్యాలకు సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇందుకు భిన్నంగా నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ప్రైవేట్ టీచర్లకు సెలవులు ఇవ్వకుండా కడప కేంద్రంగా వర్క్‌షాపులు నిర్వహించడం తగదన్నారు. చైతన్య, భాష్యం, యాజమాన్య పాఠశాలల్లో 9,10 క్లాసులు జరుగుతున్నాయన్నారు. వీటిని నిర్వహించకుండా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మానసిక వత్తిడి తప్పించాలని, ప్రైవేట్ టీచర్ల శ్రమదోపిడీని అరికట్టాలని గడ్డం రాజు కోరారు.

శిల్పారామంలో నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణంలోని శిల్పారామంలో శరన్నవరాత్రారంభం, వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పలు కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు శిల్పారామ పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మదనపల్లెకు చెందిన శ్రీ సూర్య డాన్స్ అకాడమీ మాస్టర్ సూర్య శిష్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KADAPA

E.P.No. 23/2022 in O.S.No. 3/2016
(On the file of Senior Civil Judge Court, Proddatur)

Kusetty Ramudu, S/o Venkata Swamy, Aged 40 years, Hindu, Business, R/at Door No. 12/294-1-2, Kadapa Road, Mydukur Town and Mandal, Kadapa District. **- Petitioner/D.Hr**

Versus

Kambala Bhaskar Reddy, S/o Kambala Bali Reddy, Hindu, aged about 50 years, Bricks Business, R/at Door No. 4/384, Teachers Colony, Khajipeta Village and Mandal, Kadapa District. **- Respondent / J.Dr**

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా...

పై నెంబర్ ఈ.పి.లో ఈ క్రింద కనబరిచిన షెడ్యూల్ దాఖలా ఆస్తి వేలం వేయుటకు కోర్టు వారు **02.11.2023**వ తేదీన వాయిదా వేసినారు. సదరు పై కోర్టులో **02.11.2023**వ తేదీన ఉదయం 10.30 గంటలకు వేలం వేయబడును, సదరు వేలం షరతులకు లోబడి పై కోర్టులో పైన కనబరిచిన తేదీన కొనుగోలుదారులు వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

SCHEDULE

Land an extent of Ac 0.58 cents paiki ac 0.29 cents or 0.117 Hectares situated in circar punji survey No. 581/1 of Utukuru Village fields, kadapa Municipal Corporation, kadapa Rural Sub District, Kadapa District, with all easementary Rights, Bounded by **East** : Land of Guthireddy Venkata Krishna Reddy, **West** : Land of naganna in schedule survey number, **North** : Road, **South** : Land of Anaguru Penchal Reddy.

D.Hr Value of the Property is Rs. 22,70,552/-

Ameena Value of the Property is Rs. 12,00,000/-

Note : E.P. Schedule Mentioned property is Mortgaged by Respondent / J.Dr to M/s Shri Ram City Union Finance Limited on 08.06.2011, Mortgage value of the Property is Rs. 14,00,000/- Proclaim and sale of E.P. Schedule Property subjected to Mortgage.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

SHAIK ARSHAD, B.Tech., LLB.,
Advocate, Kadapa City, Cell No : 9490266125

IN THE COURT OF THE HONORABLE SENIOR CIVIL JUDGE - BADVEL

I.P.No. 3/2023

Kamisetty Prabhakar Rao S/o Satyanarayana, aged about 64 years, Kalasapadu Village and Mandal Kadapa District.
Aadhar No: 7597 0962 2760.

...Petitioner

Vs

Rami Reddy S/o Narayana Reddy, C.H Saraswathi w/o C.H Sambayya Lakshmi Rajyam w/o Jayaramieddy, Jaladi Lakshmi Devi w/o Bramaiah, Jaladi Narashima Rao s/o Bramaiah, Bachu Padmavathi w/o Krishnamurthy, S. Nagurvali s/o Naguri Saheb, S. Mahabub Bhasha s/o Shak Akbhar Shaheb, Sirevella Subba Lakshamma w/o Narayana, S. Basheerun w/o Peeravalli, S. Rahamdbee w/o Kareemkhan, S. Saadabhi w/o Peeravali, Jaladi Veerabramaiah s/o Jaladi Pedda Narasimbullu, Jaladi Janardhan s/o Jalad Veerabramaiah, Dudekula Subbaiah s/o Pamuri Sambasivareddy, W/o Pedda Subbareddy, M.Jansi Lakshmi, W/o Vishnu, Chatakonda Sathyanarayan, S/o Sathyam, Pamuri Saraswathi, W/o Bali Reddy, Pamuri Venkata Subbamma, Mallikarjuna s/o Veeraiah, Ambati Gurramma w/o Ambati Subbaiah, Jaladi Narayana s/o Veerabramaiah, Gutthireddy Ramana Reddy s/o Chinna Subba Reddy, Thamalapenta Rajesh s/o Pichaiah, U. Balaguraiah s/o Santaiah, G. Subbarayudu s/o Sheshaiah, Gontla Venkata Subbamma w/o Gontla Thiripalayya, P. Nageswari w/o Srinivasulu, R/o Siddamurthy palli Village R/o Kalasapadu Village and Mandal, Kadapa District.
Poluri Thiripalaiah s/o Pedda Kondaiah, Venkata Narasaiah s/o Pedda Mala Kondaiah, Pulla Reddy s/o Thiripal Reddy, Poluri Thiripalaiah s/o Pedda Kondaiah, Pasupula Narayan s/o Saiannav, Nelaturi Polayya s/o Rangayya, Nelaturi Ranganayakulu s/o Nelaturi Rangayya, Nelaturi Rangayya s/o Pedda rangayya, are R/o Rajupalem Village Kalasapadu Mandal, Kadapa District.
P.Venkateswarlu s/o Pullaiah, Akula Anki Setty s/o Akula Venkataiah, Akula Srinivasulu s/o Ankaiah, R/o Gopavarampalli Village Kalasapadu Mandal, Kadapa District.
Darma Reddy s/o Pitchi Reddy, Viswanadula Gopal s/o Viswanadula Polisetty, R/o Yeguva Ramapuram Village Kalasapadu Mandal, Kadapa District.
Botta Balaiah s/o Chinna Guraiah, R/o Brahmanapalli Village Kalasapadu Mandal, Kadapa District.
Yembadi Masthan s/o Bala Yesu, R/o Pullareddy palli Village Kalasapadu Mandal, Kadapa District.
Y. Kondaiah s/o Narayana, R/o Pedda Yerasala Village Porumamilla Mandal, Kadapa District.
Konda Bali Reddy s/o Sira Reddy, R/o Thamballapalli Village Kalasapadu Mandal, Kadapa District.
Pokala Subba Reddy s/o Shesha Reddy, R/o Pittigunta Village Kalasapadu Mandal, Kadapa District.

...Respondents

NOTICE

The Petitioner named above field Petition in the Hon'ble Court to declare them Insolvents for the Total Debts of Rs. 2,09,31,000-00 Owed from you. The case is posted to 20-10-2023 and you are hereby informed through this publication in addition to Notices to be served to you by post and court process. If you failed to appear before the Hon'ble Court on the said date at 10:30 A.M. it will be proceeded basing on the material available.

B.V.RAVI KUMAR
Advocate for Petitioner
Badvel Town-Kadapa Dt.